# బాలల హక్కుల ప్రజాధ్వని – రాజ్యాంగ నియమ నిబంధనావళి

**1) అలయన్స్ పేరు:-** **బాలల హక్కుల ప్రజాధ్వని ( People's Voice for Child Rights )**

**2) అలయన్స్ విజన్:-**

" అణగారిన బాలలు,తమ పూర్తిసామర్థ్యాన్ని సాదించుకొని గౌరవ ప్రదంగా జీవించుటకు సమాజంలోని అన్ని రకాలైన వివక్షతలను నిర్మూలించి వనరులను సమన్యాయంగా సాధించడం"

**3) అలయన్స్ మిషన్:-**

" అణగారిన బాలలను, ప్రజలను ప్రభావితం చేస్తూన్నా సమస్యలపై అణగారిన ప్రజలను సమీకరించి, చైతన్య పరిచి, సమాజంలోని అసమానతలకు, అన్యాయాలకు వ్యతిరేఖంగా పోరాడి బాలల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించుటకు వారిని సమాయత్త పరచడం"

" బాలల హక్కుల ఉల్లంఘనలపై సమాజంలోని సంబందిత బాగస్వాములకు అవగాహన కల్పించి, బాలల హక్కుల సాధనలో వారు క్రీయ శీలక పాత్ర పోషించునట్లు చేయడం."

" సామాజిక చైతన్యం కలిగిన ప్రజలతో బాలల హక్కుల ఉద్యమ నిర్మాణం చేయుట ద్వారా బాలల హక్కులను సంపూర్ణంగా పరిరక్షించడం"

4) **అలయన్స్ విలవలు:-**

ఎ) ప్రజాస్వామ్య పద్ధతి
బి) సమిష్టి నాయకత్వం
సి) సమిష్టి నిర్ణయాలు
డి) పారదర్శకత
ఇ) జవాబుదారితనం
యఫ్) అహింస మార్గం
జి) పరస్పర నమ్మకం
హెచ్) లౌకిక విదానం
ఐ) సమానత్వం
జె) ఇతరుల వ్యక్తిత్వాన్ని గౌరవించడం



This document was created using SOLIDPDFCreator Plus — To remove this message, purchase the product at www.SolidDocuments.com

**5) నమ్మకాలు :-** **1)** సామాజిక, ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక వ్యవస్థలలోని అంతరాలు సామాజంలోని అసమానతలకు కారణం అవుతున్నాయి.

2) సమాజంలో ఉన్న విభిన్న సంస్కృతులను గౌరవించాలి.

3) ప్రజల బాగస్వామ్యం ద్వారనే సామాజిక మార్పు సాధ్యమౌతుంది.

4) సమన్యాయం గల సమాజ స్థాపన బాలల, ప్రజల హక్కులను గౌరవాని కాపాడుతుంది.

**6) ఉద్దేశాలు:-**

1) బాలల హక్కుల పరిరక్షణకై ప్రజలను, ప్రజా సంఘాలను చైతన్యంచేసి సంఘటిత పరచి భలోపేతం చేయడం.

2) రాజ్యాంగం కల్పించిన బాలల హక్కులను మరియు బాలల రక్షణకు సంబందించిన చట్టాలు అమలు కొరకు ప్రజాఉద్యమాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం.

3) ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేస్తూ, విద్య ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించడం.

4) అంతరాలు, వివక్షత లేనటువంటి నాణ్యమైన సమాన విద్యావ్యవస్థ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం.

5) ప్రజలందరికి వనరులు సమన్యాయంగా అందేటట్లు చేయడం.

6) బాలలందరికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ, పౌష్టికాహారం అందేటట్లు చూడడం.

7) ప్రభుత్వ పాఠశాలలు, హస్టల్ , అంగన్ వాడి కేంద్రాలు, హొమ్స్ మౌళిక వసతులకోసం పోరాటం చేయటం.

8) విద్య, ఆరోగ్య రంగాలకు తగినంత నిధులు కేటాయించాలని ఒత్తిడి తేవడం.

**7) సభ్యత్వము - మంజూరు**

- నిర్దేశించబడిన మార్గధర్శకాలను అనుసరించి జిల్లా కార్యనిర్వహణ కమిటి తన అభిష్టానూసారం సభ్యతాన్ని మంజూరు చేస్తుంది.ఎవరికైన సభ్యత్వాన్ని మంజూరు చేయని పక్షంలో ఎటువంటి కారణాలను చూపించవలసిన అవసరం జిల్లా కార్యనిర్వహణ కమిటీకి లేదు.

**8) సభ్యత్వం పొందుటకు ఈ క్రింది లక్షణాలు కలిగి ఉండాలి.**

- ఏ రాజకీయ పార్టీలలో అయినా ముఖ్యమైన హొదాలలో ఉండరాదు
- అలయన్స్ తీసుకుంటునటవంటి కార్యక్రమాలలో పాల్గోంటు ఉండాలి.
- ఒక్క సంస్థ ఒక్క మండలం లేదా ఒక్క ప్రాంతం నుండి మాత్రమే సభ్యత్వం పొందాలి.
- అన్ని స్థాయిలలో మూడవ వంతు మహిళా సభ్యత్వం, నాయకత్వం వచ్చే విధంగా చూడాలి రాబోయే రెండవ మహా సభ నాటికి మహిళా ప్రాతినిద్యాన్ని 50% పెంచాలి.
- రాష్ట్రంలోని మూడు ప్రాంతాలనుండి రాష్ట్ర కార్యవర్గంలోకి సభ్యులు సమ బాగం ఉండు విధంగా చూడాలి.



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

**9) సభ్యత్వ అర్హత**

సభ్యులు మరియు సభ్య సంఘాలు అణగారిన వర్గలకు సంబంధించిన వారె అణగారిన పిల్లల మరియు ప్రజల హక్కుల కొరకు పనిచేస్తున్నా వార్తె ఉండాలి.

- రైట్ బేషడ్ ఆర్గనైజెషన్ / వ్యక్తిగతంగా
- ప్రజా సంఘాలు

యువ సంఘాలు

మహిళ సంఘాలు

బాలల సంఘాలు

సమస్యల పై పని చేసే సంసలు

**10.1) సభ్యత్వ రుసుము :-**

ఎ) సంస్థలు - 100/- రూ.లు

బి) వ్యక్తులు - 50/- రూ.లు

సి) సి'బి.వో్ - 50/-రూ.లు

పై సూచన ప్రకారం సభ్యత్వ రుసుము చెల్లించి రశీదు పొందవలెను.

**10.2) సభ్యత్వ కాల పరిమితి** ప్రస్తుతం తీసుకున్న సభ్యత్వం చెల్లుబాటు కాలం ఒక సంవత్సరం. ప్రతి సంవత్సరం రినివల్ చేయించుకోవాలి.

**10.3) సభ్యత్వ బౌగోళిక పరిది.** – రాష్ట కమిటీలో కనీసం1/3 వంతు జిలాలు బాగస్వామ్యము కలిగి ఉండాలి.

అ) జిలాల్లో కనీసం1/3 వంతు మండలాల సభ్యత్వం కలిగి ఉండాలి.

ఆ) ఒక్కో సంస్థ/ వ్యక్తి / సి.బి.వో ఒక్క మండలము నుండే ప్రాతినిథ్యం వహించాలి.

ఇ) రెండవ మహా సభనాటికి ఇప్పుడున్న 1/3 మహిళా నాయకత్వం 50% ప్రాతినిధ్యం ఉండాలి.

**11) అలయన్స్ నిర్మాణం :-**

1) **జిల్లా స్థాయి :-**

**జిల్లా జనరల్ బాడి అనగా :-** ప్రతి జిల్లాలో సభ్యత్వం పొందిన వ్యక్తులు, సి.బి.వో్, సంస్థల ద్వారా ఏర్పడుతుంది. జిల్లా జనరల్ బాడి కనీసం 20 మంది సభ్యులు సభ్యత్వం కలిగి ఉండాలి. సభ్యత్వం పొందినవారిలో కనీసం 50% సంస్థలు,సిబివో్ ఉండాలి.

**జిల్లాకమిటి కార్యవర్గం అనగా :-** జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా జనరల్ బాడి సభ్యుల చేత ఎన్నుకోబడుతుంది. జిల్లాలో ఈ సంఖ్య 13 మందిని కలిగి ఉండాలి. ఎన్నిక కాబడిన వీరిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా పిలుస్తారు.



This document was created using SOLIDPDFCreator Plus
To remove this message, purchase the product at www.SolidDocuments.com

**జిల్లా గవర్నింగ్ బోర్డ్ అనగా** జిల్లా కార్యవర్గ సభ్యులనుండి 5 మంది సభ్యులను క్రిందివిదముగా జిల్లా కార్యవర్గం ఎన్నుకుంటుంది. వీరిని గవర్నింగ్ బోర్ సభ్యులగా పిలుస్తారు.

1. అద్యక్షులు
2. ఉపాధ్యక్షులు.
3. కార్యధర్శి
4. సహాయకార్యదర్శి,
5. కోశాదికారి.

– జిల్లా స్థాయిలో కార్యధర్శి కీలక పాత్ర పోషిస్తారు

**2. రాష్ట్ర స్థాయి:-**

**రాష్ట్ర జనరల్ బాడి అనగా :-** అన్ని జిల్లానుండి ఎన్నుకోబడిన కార్యనిర్వహక కమిటి సభ్యులు.

**రాష్ట్ర కార్యవర్గం అనగా :-** అ) సభ్యా జిల్లానుండి ఎన్నికైన అద్యక్ష, కార్యదర్శులతో ఏర్పాటు అవుతుంది ( ప్రతి జిల్లానుండి 1+1)

**రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్ అనగా :-**

క్రింద కనబర్చిన తొమ్మిది మందిని రాష్ట్ర కార్యవర్గం చేత ఎన్నుకోబడినది

| హెూదా | సంఖ్య |
|---|---|
| 1. అద్యక్షులు | ఒక్కరు |
| 2. ఉపాధ్యక్షులు. | ముగ్గురు |
| 3. ప్రదాన కార్యధర్శి | ఒక్కరు |
| 4. సహాయకార్యదర్శి, | ముగ్గురు |
| 5. కోశాదికారి. | ఒక్కరు |

– రాష్ట స్థాయిలో " కీ " పోస్ట్ ప్రదాన కార్యధర్శి ది.

**12) ఒక వ్యక్తి – ఒక పదవి**

ఎవరైతే రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్‌కు ఎన్నుకోబడుతారో వారికి ఇది వర్తిస్తుంది. జిల్లా గవర్నింగ్ బోర్డ్‌నుండి రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్‌కు ఎన్నుకోబడిన వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. కొని సందర్భాలలో జిల్లా గవర్నింగ్ బోర్డ్‌కు సంబందించిన వ్యక్తి జిల్లా స్థాయిలో తన పోస్టుకు రాజినామా చేసినట్లైతే, అతను కార్యానిర్వహక కమిటి సభ్యుడు మాత్రమే. కార్యనిర్వహక కమిటి సభ్యుడు జిల్లానుండి రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్‌కి ఎన్నుకోబడితే, అతను / ఆమే జిలాస్థాయిలో తన కార్యానిర్వహక కమిటి సభ్యత్వమునకు రాజినామ చేయవలసిన అవసరం లేదు.



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

**13) గవర్నింగ్ బోర్డ్ సభ్యుల ఖాళీ అయిన స్థాయిని నింపు ప్రక్రియ:-** జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో సభ్యులు రాజినామ చేసినా కారణంగా ఏదైన ఖాళీ అయిన స్థానంలో లేదా అలయన్స్ ద్వారా తొలగించిన సభ్యులను ఆ ఖాళీని వరసగా కార్యనిర్వహక కమిటి ద్వారా జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో నింపుతారు.

ఎవరైన కార్యానిర్వహక కమిటి సభ్యుడు జిల్లా మరియు రాష్ట్రస్తాయిలో రాజినామా చేసినట్లైతే ఆ కార్యనిర్వహక కమిటి ఒక వ్యక్తిని ఖాళీ అయిన పోస్ట్‌లో జనరల్ బాడినుండి ఎన్నుకుంటుంది.

**14) ఆహ్వాన సభ్యులు:-**

**జిల్లా స్థాయి :-** జిల్లా కార్యానిర్వహక కమిటి సమావేశమునకు ఎవరినైన అవసరాన్ని ముగ్గురు వ్యక్తులను జిలా కార్యవర్గంలోకి ఆహ్వానించవచ్చు. ఈ వ్యక్తులు అలయన్స్‌కి అవసరమైన సమాచారం ఇవ్వవచ్చును. ఈ వ్యక్తులు రాజకీయ పార్టీలలో కీలకమైన పదవులలో ఉండరాదు. వీరుకి ఏలాంటి ఓటు హాక్కు గాని అదికారిక హెూదాగాని ఉండదు.

**రాష్ట్ర స్థాయి :-** రాష్ట్ర కార్యానిర్వహక కమిటి సమావేశమునకు ఎవరినైన అవసరాన్ని ఐదు మంది వ్యక్తులను రాష్ట్ర కార్యవర్గంలోకి ఆహ్వానించవచ్చు. ఈ వ్యక్తులు అలయన్స్‌కి అవసరమైన సమాచారం ఇవ్వవచ్చును. ఈ వ్యక్తులు రాజకీయ పార్టీలలో కీలకమైన పదవులలో ఉండరాదు. వీరుకి ఏలాంటి ఓటు హాక్కు గాని అదికారిక హెూదాగాని ఉండదు.

**15) క్రియాత్మక కమిటీల ఏర్పాటు:-**

రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్ వివిధ రకాల విధుల కమిటీలను నియమిస్తుంది. ఆర్ధిక శాఖ, మీడియా కమిటి మొద.. ఈ విధుల కమిటిలను రాష జనరల్ బాడి నుండి ఏర్పాటు చేసారు.

**16) సమావేశాలు:-**

**1. జిల్లాస్థాయి:-**

- జనరల్ బాడి సమావేశం సంవత్సరంలో ఒక్క సారి నిర్వహించడం
- జిల్లా కార్యనిర్వహన కమిటి సమావేశం 3 నెలలకు ఒక్కసారి
- జనరల్ బాడి మరియు కార్యనిర్వహక కమిటి సమావేశాలకు కనీసం 2/3 మంది సభ్యులు హాజర్ కావాలి

- సమిష్టి నిర్ణయాలు తయారు చేసే ప్రక్రియను ప్రోత్సహించాలి. ఇది కొన్ని సందర్భలలో సాద్యం కాకపోతే అప్పుడు 51% మిజార్టీ సభ్యుల నిర్ణయాలను పరిగణలోనికి తీసుకోవాలి.

**2. రాష్ట్ర స్థాయి:-**

- రాష్ట్ర జనరల్ బాడి సమావేశం 3 సంవత్సరములకు ఒక్క సారి నిర్వహించడం
- రాష్ట్ర కార్యనిర్వహక కమిటి సమావేశం సంవత్సరంలో రెండు సార్లు జరగాలి.



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

- రాష్ట్ర గవర్నింగ్ బోర్డ్ సమావేశం 3 నెలలకు ఒక్క సారి జరగాలి, మరియు అదనంగా సమావేశాలు అవసరం ఉంటే నిర్వహించవచ్చు.

- జనరల్ బాడి, కార్యనిర్వాహక కమిటి మరియు గవర్నింగ్ బోర్డ్ సమావేశాలకు కనీసం 2/3 సభ్యులు హాజర్ కావాలి.

- సమిష్టి నిర్ణయాలు తయారు చేసే ప్రక్రియను ప్రోత్సహించాలి. ఇది కొని సందర్భాలలో సాధ్యం కాకపోతే అప్పుడు 51% మెజార్టీ సభ్యుల నిర్ణయాలను పరిగనలోనికి తీసుకోవాలి.

**17) ఆఫీస్ బేరర్స్ పదవి కాలం:-**

ఎన్నుకోబడిని సభ్యులందరి పదవి కాలము 3 సంవత్సరాలు లేదా వచ్చే ఎన్నికల వరకు ఇది జిల్లా మరియు రాష్ట్రాలకు వర్తిస్తుంది.

జిల్లా, రాష్ట్ర స్థాయిలో వరసగా సభ్యుడు 2సంవత్సరాలకంటే ఎక్కువగా ఉండరాదు.

**18) ఎటువంటి సందర్భాలలో సభ్యత్వం రద్దు అవుతుంది:-**

సభ్యత్వ తొలగింపు క్రింది సూచనల ద్వారా తొలగించవచ్చును

- సభ్యత్వం చెల్లించని ఎడల.
- మరణించినపుడు.
- రాజీనామా చేసినట్టు రాజీనామా పత్రాన్ని కార్యవర్గ కమిటికి ఇచ్చినపుడు.

**19) సభ్యత్వంరద్దు:-**

సభ్యత్వ రద్దు క్రింది సూచనల ద్వారా రద్దు చేయవచ్చును.

- ఒక్క వ్యక్తి వరసగా 3 సార్లు సమావేశమునకు సరైన కారణం లేకుండా గైరాజర్ అయితే, ఆ సభ్యత్వం రద్దు చేయబడుతుంది. ఇది జిల్లా మరియు రాష్ట్రస్థాయిలకు వర్తిస్తుంది.
- సభ్యుడు రాష్ట్ర అలయన్స్ నిధులను దుర్వినియోగం చేసినప్పుడు
- సభ్యుడు రాష్ట్ర అలయన్స్ కార్యక్రమాలకు వ్యతిరేఖంగా వ్యవహరించినపుడు.

**20) అలయన్స్ రాజ్యాంగ సవరణ:-**

- రాష్ట్ర జనరల్ బాడి సమావేశంలో మాత్రమే మూసాయిదా సవరణ చేయవచ్చును.
- జనరల్ బాడి మరియు కార్యనిర్వహణ కమిటి సమావేశాలకు కనీసం 2/3 మంది సభ్యులు హాజర్ కావాలి
- మూసాయిదా సవరణకు కనీసం 75% మెజార్టీ ఉండాలి.

**21) గవర్నింగ్ బోర్డ్ విధులు– బాధ్యతలు:-**

**అధ్యక్షులు:-**

- సమావేశాలకు అధ్యక్షత వహించడం
- సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడంలో బాధ్యత వహించడం.

This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

- అజెండాను మరియు కార్యక్రమాలను రూపొందించడంలో తనదైన పాత్రను పోషించడం.
- అలయన్స్ కార్యక్రమాలను పర్యవేక్షించడం.
- సమావేశాల నిర్వహణలో ప్రధాన కార్యదర్శికి సహాకరించడం.
- బ్యాంక్ ఖాతా ప్రధాన కార్యధర్శి మరియు కోశాధికారితో ఉమ్మడి ఖాతా దారుగా ఉంటు, అలయన్స్ ఆర్థిక కార్యకలాపాలలో తన సహాకారము అందించడం.

**ప్రధాన కార్యధర్శి:-**

- సమావేశ తేదిని, సమయాన్ని గవర్నింగ్ బోర్డ్ సమన్వయంతోటి నిర్ణయించడం.
- సమావేశపు అజెండాను రూపోందించడం, కార్యక్రమాల నివేదిక సమర్పించడం.
- అలయన్స్ యొక్క కార్యకాలాపాలను పర్యవేక్షించడం, భవిష్యత్ కార్యచరణ ప్రణాళక చేయడంలో కీలక పాత్ర పోషించడం.
- బ్యాంక్ ఖాతా  అధ్యక్షుడు మరియు కోశాధికారితో ఉమ్మడి ఖాతా దారుగా ఉంటు, అలయన్స్ ఆర్థిక కార్యకలాపాలలో తన సహాకారము అందించడం.
- సమావేశానంతరం అధ్యక, కార్యధర్శుల సహాయంతోటి రిపోర్ట్‌ను సభ్యులకు పంపడం.

**ఉపాధ్యక్షులు:-**

- అధ్యక్షులు లేనప్పుడు అధ్యక్షుని బాధ్యతలు నిరంహిసారు.
- అధ్యక్షునకు సహాయకారిగా ఉండటం.
- అధ్యకుడితో కలసి మిడియా సమావేశాలనందు పాల్గోనడం.

**కార్యదర్శి:-**

- ప్రధాన కార్యదర్శి లేనప్పుడు వారి బాధ్యతలు నిర్వహించడం.
- ప్రధాన కార్యదర్శునకు సహాయకారిగా ఉండటం.

**కోశాధికారి:-** - అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులతో పాటు బ్యాంక్ ఖాతాకు ఉమ్మడి ఖాతా దారునిగా ఉండటం.

- అలయన్స్ యొక్క జమ, ఖర్చుల మరియు వివరాలను సమావేశమునందు సభ్యులకు తెల్పడం.
- సంవత్సరిక ఖర్చులు మరియు బడ్జెట్ ప్రణాళిక తయారు చేయునప్పుడు కీలక పాత్ర పోషించడం.
- అధ్యక్ష, కార్యదర్శులు జమ, ఖర్చులను పర్యవేక్షిస్తున్నప్పుడు సహాకరించడం.
- అలయన్స్ సూచించిన ఆర్థిక విధానాలు అమలయ్యేటట్లు చూడటం.



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

**కార్యనిర్వహణ కమిటి సభ్యులు:-**

- ఎన్నుకోబడిన స్థాయి సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవ్వడం సమిక్షలోను, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించడంలోను తమ పాత్రను పోషించి సమావేశములందు చేసిన తీర్మాణాలకు కట్టుబడి ఉండటం.

- అలయన్స్ అవసరాల రీత్యా పై స్థాయి నాయకత్వం సహకారం కోరినప్పుడు సహకరించడం.

**22) అలయన్స్ బ్యాంక్ ఖాతాలు:-**

1. **జిల్లాస్థాయి:-** బ్యాంక్ ఖాతా రాష్ట్ర అలయన్స్ పేరుతో అధ్యక్షుడు, కార్యధర్శి మరియు కోశాధికారి ద్వారా ఉమ్మడి ఖాతా తెరిపించాలి.బ్యాంక్ లావాదేవీలు నడపడానికి ఇద్దరు సభ్యులు సంతకం చేయవలసి ఉంటుంది.

2. **రాష్ట్రస్థాయి:-** బ్యాంక్ ఖాతా రాష్ట్ర అలయన్స్ పేరుతో అధ్యక్షుడు, కార్యధర్శి మరియు కోశాధికారి ద్వారా ఉమ్మడి ఖాతా తెరిపించాలి.బ్యాంక్ లావ దేవీలు నడపడానికి ఇద్దరు సభ్యులు సంతకం చేయవలసి ఉంటుంది.

**23) సభ్యత్వ రుసుము విభజన:-**

- జిల్లా కమటీకి 75%
- రాష్ట్ర కమిటీకి 25% ప్రకారం పంపిణి జరుగుతుంది.

**24) సభ్యత్వ రుసుము వాడుటకు నిబంధనలు:-**

- జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో కార్యనిర్వహక కమిటికి నిదులను అలయన్స్ కార్యక్రమాలకు వాడుకోవాడానికి నిర్ణయాలు తీసుకొనే అదికారం కలదు.

**25) ఎన్నికల ప్రక్రియ**

- ఎన్నికలో పాల్గోనుటకు అర్హతలు



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com

**26) ఎన్నికల పరిశీలకులు:-**

- ఒక్క ప్రాంతంలో జరుగు ఎన్నికలకు పరిశీలకులుగా వెళ్లువారు వేరొక్క ప్రాంతానికి చెందినవార్తై ఉండాలి

- ఈ పరిశీలకులు కనీసం రాష్ట్ర కన్వీనర్ లేదా రాష్ట కో- కనీనర్ లేదా ప్రాంతీయ కనీనర్ లేదా ప్రాంతీయ కో- కన్వినర్ హెూదా కలిగిన వార్తై ఉండాలి.

**27) ఎన్నికల నిర్వహణకు నియమ నిబందనలు:-**

1. ప్రతి సబ్ రిజనల్ ముగ్గురి పేర్లను పైనల్ చేస్తూంది. ఎన్నికల కమిషన్ సభ్యులుగా నియమించిన ఆ వ్యక్తుల గురించి సంక్షిప్త సమాచారం రాష్ట్ర కన్వీనర్‌కు పంపుతుంది. రాష్ట్ర కన్వీనర్ ప్రతి సబ్ రీజినల్‌కు ఎన్నికల కమిషన్ సభ్యులను నియమిస్తాడు. జాబితలో ఉన్న ఉన్న ముగురిలో ఎన్నికల ప్రకియ కోసం ఇదరిని తీసుకుంటారు. మూడవ వ్యక్తిని వెనకకి పంపుతారు.

2. సబ్ రిజనల్ కన్వీనర్ ఎన్నికల కమిషన్ సభ్యులకు సంబందించి ఎన్నికల నియమనిబందనల గురించి బాద్యత తీసుకోవాలి.
3. ఎన్నికల కమిషన్ సభ్యులు రాష్ట్ర ఎన్నికల కోసం కోర్ కమిటి సభ్యుల ద్వారా గుర్తించి ప్రకటిస్తారు. వీరికి రాష్ట్ర కన్వీనర్ ద్వారా ఎన్నికల ప్రక్రియ, నియమనిబందనల గురించి చెప్పడం జరుగుతుంది.
4. ఎన్నికల కమిషన్ సభ్యులు జిల్లా, రాష్టస్థాయిలో ఎన్నికలను నిర్వహించడానికి పూర్వ అనుభవం కలిగి ఉండాలి.
5. ఎన్నికల కమిషన్ సభ్యులు రాజకీయ పార్టీలలో ఉండకూడదు.
6. ఎన్నికల కమిషన్ సభ్యుడు రాజకీయ పార్టీలకు సంబందించిన సంస్థలలో నాయకత్వ ఉండకూడదు.
7. ఒక్క సారి ఎన్నికల కమిషన్ సభ్యులను నియమిసే, వారికి ఎన్నికలకు నిర్వహించుటకు సర్వాధికారాలు ఉంటాయి.
8. ఎన్నికలు ముగించిన తర్వాత, ఎన్నికల కమిషన్ అధికారులు ఎన్నుకోబడిన సభ్యులను ప్రకటిస్తారు
9. ఒక్కసారి ప్రకటన పత్రాలు ఇచ్చినట్లైతే, ఎన్నుకోబడిన సభ్యుల వివరాలు సంబందిత వ్యక్తులకు ఇచ్చి సంతకం చేయాలి.
10. యస్.వి.యస్.యస్. సభ్యులు నియామక తేదిని తెలియ జేయాలి.
11. పోటి చేసే వ్యక్తి ఒక వ్యక్తి ద్వారా మరియు రెండవ వ్యక్తి మరియొక్క వ్యక్తి ద్వారా ప్రతిపాదించవచ్చును.
12. ఇది రహాస్య ఓటింగ్. బ్యాలెట్ పేపర్ ఎన్నికల అధికారి సంతకం, వరసక్రమము కలిగిఉంటుంది.



This document was created using SOLIDPDFCreator Plus To remove this message, purchase the product at www.SolidDocuments.com